# అందమే ఒక శాపం

★



రచన : "శ్రీకేశ్"

మహిళామండలి సమావేశం నుండి ఇంటికొచ్చిన సునీతకు తలనిండా ఎన్నో ఆలోచనలు. ఆ ఆలోచనలకు ప్రతిరూపకల్పన తనకేది కన్పించకుంటుంది. ఓ ఘడియ సేపు వరండా చుట్టూ పచార్లుచేసింది. తనకేదో ఆలోచన తట్టిందేమో ఫోన్ రిసీవర్‌ను ఎత్తి తనకు కావలసిన నెంబరుకు కాల్ చేసింది.

'హల్లో...' సునీత కంఠంలో ఏదో వణికి.

'ఎవరు మీరు?' లాయర్ విశ్వనాథంగారి గొంతు ఖంగుమంది.

'నేను'

'అంటే'

'నా పేరు సునీత, టాబాగార్డన్స్ నుండి మాట్లాడుతున్నాను'

'అంటే మీరు లెక్చరర్ శేఖరం గారి భార్యగారన్న మాట'

'ప్రస్తుతానికి'

'నాకేం అర్థం కాకుంటుంది'

'మీకు అర్థం కావాలనే ఫోన్ చేసాను'

'అంటే...?'

'ఏమీ లేదు, మా వారికి విడాకులిచ్చేయాలను కొంటున్నాను' సునీత మాటలు సింపుల్ గా వున్నాయి.

'నిర్ణయించే అతనికి విడాకులిచ్చేయాలను కొంటున్నారా?'

'బాగానే నిర్ణయించుకొన్నాను. ఇంతకన్న పరిష్కార మార్గమేమీ కనబడలేదు' సునీత మాటల్లో నిర్లక్ష్యత.

'అయితే ఈ విషయాన్ని మీ భర్తగారికి తెలియజేసారా?'

'అతనికి తెలియజేయవలసిన అవసరమే లేదు'

'దీనిని బట్టి మీ భర్తగారిమీద మీకు విముఖత కలిగిందన్న మాట'

'అన్నమాట కాదు. ఉన్నమాటే!'

'కుటుంబాలను కలిపే లాయర్ని కానీ, కుటుంబాలను విడదీసే లాయర్ని కాను. క్షమించండి మీరు ఇంకో లాయర్ని కన్సల్ట్ చేసుకోండి' లాయర్ విశ్వనాథం గారి గొంతు ఖంగుమంది.

'అయితే మీరు ఈ కేసును డీల్ చేయరన్నమాట!'

'చేయను, చేయలేను. శేఖరంలాంటి సహృదయుడికి మోసం చేయలేను'

'దీనిలో మోసమేం లేదు. మోసం చేదల్లా నా భర్తే!'

'అది నేను నమ్మను'

'అందుకే మగవాళ్ళంటే చాలా అసహ్యం. ఆడది ఏం చెప్పినా మగవాడు నమ్మడు. నా భర్త నన్ను అడుగడుకి నమ్మకుంటున్నారు. అసలు భార్యా భర్తలంటే పాలునీళ్ళలా కలిసిపోవాలని అంటారు. కానీ మాలో ఆ కలయిక శక్తి లేదు. పాలు పాలుగానే నీరు నీరుగానే ఉండిపోతుంది మాలో. దానికి కారణం నాకు తెలియదు. అడుగడుగున చిత్రవధ పడే కన్న విడాకులిచ్చేయడమే ఎంతో మేలని తోచింది. అందుకే మిమ్మల్ని కన్సల్టు చేయవలసి వచ్చింది. నా స్థానంలో ఏ ఆడదున్నా భర్తకు విడాకులు ఈయక తప్పదు' సునీత ఆవేశంగా చెప్పుకు పోతూంది.

'ఒక్క క్షణం ఆగండి. మీలో ఏ విషయంలోను అతను ఏకీభవించలేదంటే మీలో ఏదో ఒక లోపం వుండొచ్చు'

'నాలో ఏలోపం లేదు'

'అలా మీరంటే నేనొప్పుకోనేది లేదు. మీలో ఏదో లోపం వుంది గాబట్టి మీతో అతను ఏ విషయంలోను ఏకీభవించలేక పోతున్నారు. అది సరే రేపటి రోజు మీతో చాలా మాట్లాడాలనుకొంటున్నాను. అందుకు నేను మీ ఇంటికి వస్తాను. మీకేమైన అభ్యంతరం వుంటే...' విశ్వనాధం గారు వాక్యాన్ని పూర్తి చేయక మునుపే సునీత అందుకొంది

'నో...నో... నాకలాంటి అభ్యంతరాలు ఏవీ లేవు రేపటి రోజు ఏడు గంటలకు మీకోసం ఎదురు చూస్తుంటాను. మరచిపోవద్దు' ఫోన్ రిసీవర్ను డించేసింది సునీత.

♦ ♦ ♦

వెన్నెల పిండారబోసినట్లుగా వుంది. సంపెంగి సన్నజాజుల పూలవాసనలు పూలతోట చుట్టూ ఘుమ ఘుమలాడుతున్నాయి. మామిడి చెట్టు మీద కోయిల తన గాన కంఠాన్ని విన్పించుతుంది. వెన్నెలనే ఆహారంగా చేసుకొన్న చకోర పక్షులు మేఘ సామ్రాజ్యాన్ని యేలుతున్నాయి. సునీతలో ఆలోచనలు పెరుగుతున్నాయి.

వీధి తలుపు తట్టిన శబ్దంతో సునీత ఆలోచనలకు అంతరాయం కలిగింది.

(4)

యెలెన్

ELLEN ISI

మోటారు మరియు పంపులు

ఆంధ్ర ప్రభుత్వముచే అధికారము పొందియున్నది.




Manufacturers of :-
Single Phase Motors, 3 Phase Motors Centrifugal Pumps, Domastic Pumps Domestic Mono Blocks and Jet Pumps, Jet Mono Blocks.



For PARTICULARS

ELLEN INDUSTRIES

Peelamedu, Coimbatore - 641 004.

: బ్రాంచి :

యెలెన్ ఇండస్ట్రీస్

7-8-177, ఘన్మండి, సికిందరాబాదు-3 (ఎ.పి.)

వెళ్ళి తలుపుతీసింది. తను ఊహించిన వ్యక్తే తలుపు తట్టారు. అతను ఎవరో కాదు తన భర్తే!

'ఈ రోజేం అడగలేదు ఏం లేటుగా వచ్చారని?'

'అలా అడగవలసిన అవసరం తప్పింది'

'ఏమిటో నీ మాటలు అర్థంకాకుంటుంది సునీతా!'

'రేపుదయానికి అంతా అర్థమైపోతుంది'

'అంటే...?'

'ఏమీలేదు. మీకు విడాకు లిచ్చేయాలను కొంటున్నాను'

'నిర్ణయానికొచ్చే విడాకు లిచ్చేయాలను కొంటున్నావా?'

'నిర్ణయాలతో నాకేం పనిలేదు. ఎవరి భవిష్యత్తు వాళ్ళది'

'నీకేం లోపం చేశానని'

'ఇంకేం చేయాలండీ. చేసిన వన్నీ చేస్తున్నారు. అడుగడుగికీ చిత్రవధ చేస్తున్నారు'

'నేనెందుకు చిత్రవధ చేస్తానో తెలుసుకొన్నావా?'

'తెలుసుకొనే అవసరం లేదు. ఇక అవసరముండదు. రేపే లాయర్ విశ్వనాథంగారు వస్తున్నారు'

'లాయర్ విశ్వనాథంగారితో నీ నిర్ణయాన్ని చెప్పవన్నమాట!'

'అతనే మన కేసును డీల్ చేస్తున్నారు'

'కాదు అతనితో కావాలనే నీవు డీల్ అవుతున్నావ్'

'అదే మీలో లోపం లేదు. అందుకే మిమ్మలను విడాకు లిచ్చేయాలను కొంటున్నాను. అడుగడుగున అనుమానాలతో బ్రతికే బ్రతుకున్న మీకు విడాకులిచ్చేయడమే ఎంతో మేలు. రేపు ఉదయం అతను రాక తప్పదు. నేను మీకు విడాకులీయక తప్పదు'

సునీత మాటలు పూర్తి కాకమునుపే శేఖర్ అందుకొన్నాడు

'నీవు అతనితో లేచిపోక తప్పదేమో!'

'ఏమండీ!'

'ఏం ఎందుకా అరుపు? నేనేం అన్నానని?'

'ఇంకేం అనాలండీ!'

'నేనేం తప్పనలేదు. నాకు విడాకులిచ్చి అతనితో లేచిపోవాలనేకదా నీ ఉద్దేశ్యం'

'అలాంటి ఉద్దేశ్యాలు నాలో ఉన్నాయనే మీరు నన్ను చిత్రవధ చేస్తున్నారు'

'నా సైకాలజీని సులభంగా అర్థంచేసుకోగలిగేవే!'




మేము అతినూతనమైన యంత్రసాధనములను ఉపయోగించి అతి సరసమగు, ఆకర్షణీయముగా, నేత్రానందకరమైన, జంకాళాలు మరియు బెడ్ షీట్లను తయారుచేయుచున్నాము. మహాశయులు మాకు చేయూతనిచ్చి అత్యధికముగా ఆర్డరు ఇవ్వవలెనని కోరుచున్నాము. మీ ఆర్డరును వెంటనే గమనించి సప్లై చేయుదుము.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

**Sivakumar Industrials**

BHAVANI-638 301.

P.B. No. 38. Tel.: "Jamkalam"

Phone No.: 265

'మీరు నా మెడలో తాళికట్టిన మరుక్షణంలోనే తెలుసుకొన్నాను'

'ఏమని?'

'నలుగురి ముందూ నన్ను తిరగనీయరని అనుమానాలతో నన్ను చిత్రవధ చేస్తారని'

'అంతే తెలుసుకొన్నావా?'

'మరెంతో తెలుసుకొన్నాను'

'ఇంకా ఏమని?'

'నా అందాన్ని కొరుక్కు తింటారని, నా అందాన్ని బంధిస్తారని నాకు బయట ప్రపంచమే తెలియజేయనివ్వరని ఎప్పటికైనా భర్తగా మీ అర్హత పోగొట్టుకొంటారని'

'అంతేనా?'

'ఇంకా ఎన్నో ఎన్నో విషయాలున్నాయి. కానీ, అవి మీతో చెప్పే ఓపిక కూడ లేదు. నన్ను మరి డిస్టర్బ్ చేయకండి. ప్లీజ్ గోఅవే' అనుమానపు బ్రతుకులు బ్రతికేకన్న విడాకులిచ్చి ఒంటరిగా బ్రతకడమే నా జీవితానికి శ్రేయస్కరం' సునీత కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

'అయితే నీ నిర్ణయాన్ని మార్చుకోనంటావ్'

'మార్చుకొంటే నా బ్రతుకు నరకం. అందుకే నే మార్చుకోనేది లేదు'

'అయితే అనుభవిస్తావ్?'

'అనుభవించేదల్లా అనుభవించేశాను. ఇకనైన నన్ను మనిషిగా బ్రతకనీయండి'

'నిన్ను మనిషిగా బ్రతకనిస్తాను కానీ, విడాకుల విషయం మరెప్పుడు ప్రస్తావించకు. లాయర్ విశ్వనాథం గారికి రేపు ఉదయం రావొద్దని ఫోను కాల్ చేయ్'

'చేయను'

'ఏం?'

'రేపు ఏదో తేలిపోవలసినదే'

'అంతే నీ నిర్ణయానికి తిరుగులేదన్న మాట'

'అంతే'

'సునీ! నీవు ఎంత మొండివో నేను అంతకన్న శత మొండిని. అసలు నీవీ పరిస్థితికి దిగజారడానికి కారణం

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు ఆధారపడదగినవి.

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో

లోధ్ర

★

గర్భపోషణకు సుఖ ప్రసవమునకు

గర్భ రక్షక

★

వేవిళ్ళకు, మలబద్ధకమునకు

మాదీఫల రసాయనం

★

ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి

సౌభాగ్య శొంఠి

★

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్,

మద్రాసు - 600 014.

ఏజెంట్లు :-

సీతారామ జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్)

విజయవాడ.

నీకు పెళ్ళిచూపుల విషయంలో నిన్ను చూడ్డానికని ఆరోజు మీ ఇంటికి వచ్చిన నాడు నేవేసిన మొదటి ప్రశ్నకు నీ విచ్చిన ఆ జవాబే నిన్నీ పరిస్థితికి తీసుకు వచ్చింది' శేఖరం మాటల్లో ఆవేశం.

'ఏమిటది?'

'నిన్ను చూడ్డానికని వచ్చిననాడు నేనడిగే మొదటి ప్రశ్న జ్ఞాపకం ఉండొచ్చు నీకు'

'ఉంది. ఏం పేరని నన్నడిగారు'

'నీవేం జవాబిచ్చావ్?'

'నేను మర్చిపోయాను'

'కాని, నేను మరవలేదు. నీవిచ్చే జవాబు ప్రతిక్షణం నన్ను దహించి వేస్తుంది'

'చెప్పండి. నేనేం జవాబు చెప్పానో చెప్పండి'

'నలుగురు వింటే అసహ్యించుకొనేది చెప్పావ్'. 'పేరులో ఏముంది. అందమున్న ఆడదికి పేరు అనవసరం, నన్ను ఏ పేరు పెట్టిన దేర్ ఈచ్ నో అబ్జక్షన్' నీవు అలా సమాధానం ఇచ్చినప్పుడు ని ముఖం వైపు ఎంత అందగత్తెవో అని చూడలేదు. నీ మనసులోని లోతులను చదివాను. నీ మాటలకు మా అమ్మా, నాన్నలు నిన్ను పెళ్ళిచేసుకో వద్దన్నా ఎప్పటికైన అహంకారాన్ని వదలగొట్టాలనే నేను పెళ్ళిచేసుకొన్నాను.

నిన్ను పెళ్ళిచేసుకొన్న తరువాత నీవు ప్రతి క్షణం నీ అందం ముందు నేను బానిసైపోతాను అనుకొనే దానివి, నలుగురిలో అందం ప్రదర్శించి వాళ్ళను ఆకట్టుకోవాలనుకొనే దానివి. అందుకే నలుగురి ఎదుట నిన్ను తిరుగనివ్వలేదు. అందుకే నీకు బయట ప్రపంచమే చూపలేదు. కాని ఈ రోజు ఉదయం నిన్ను మహిళామండలికి పంపించానంటే కారణం నిలో మార్పురావాలనే.

కాని, నేనూహించేలా మార్పురాలేదు. భర్త భార్యకు విడాకులిచ్చే ఈ రోజుల్లో, భార్యే భర్తకు విడాకులిస్తుందంటే ఈ మహిళా సమాజం ఎంత ముందుకు పోతుందో నాకు నవ్వొస్తుంది.

ఒకటి గుర్తుంచుకో! ఆడది అందాన్ని చూచి ఎవరూ పెళ్ళిచేసుకోరు మనసులో గుణాన్ని చూచి పెళ్ళిచేసుకొంటారు.

లాయర్ విశ్వనాథం ఎవరో కాదు నా ప్రాణస్నేహితుడె. ని కళ్ళు తెరిపించాలనే నేను నాటకమాడాను. నా కల్ల తప్పంటే నేనే విడాకులు యిప్పించే ఏర్పాటు చేస్తాను. ఈ రాత్రికి నిర్ణయించుకో. కాని, జీవితంలో తోడొకరున్నప్పుడే జీవితం సాఫీగా పోతుంది. వస్తాను లైట్లార్పుకొని పడుకో అక్కడ నుండి వెళ్ళిపోయాడు శేఖరం.

సునితకు ఎంత ప్రయత్నించి నిద్రపోదామన్న నిద్ర రాకుంటుంది. తన మనసులోని మానసిక సంఘర్షణలే తనను ప్రశాంతంగా నిద్రపోనియకుంటున్నాయి. మనసులోని ఆలోచనలు బ్రేకులేని సైకిల్‌లా పరుగులు తీస్తున్నాయ్. ఆ ఆలోచనలకు ఒక రూపకల్పన కలిగిందేమో హాయిగా నిద్రపోయింది.

'సుని! లాయర్ విశ్వనాథం గారొచ్చారు' శేఖరం పిలుపుకి ఇంట్లోనుండి బయటకు వచ్చింది సునీత.

'నమస్కారం విశ్వనాథం గారు'

'అవవోయ్ ని నమస్కారాలు. కట్టుకొన్న భార్యను ఒక మనిషిగా చూడలేని నివంటే నాకు అసహ్యం లాయర్ విశ్వనాథంగారు పొడుం పీల్చుతూ అన్నారు.'

అందుకే మేమిద్దలం ఒక నిర్ణయానికి వచ్చాం. ఎవరు బ్రతుకులు వాళ్ళు బ్రతకాలని. ఇంతవరకు ఆమెను ఓ మనిషిగా చూడలేదంటే దానికి కారణం నికు తెలుసు ఆమెకు తెలుసు నేను విడాకులు పుచ్చుకోడానికి తయారై ఉన్నాను మరి సునిత నిర్ణయం కూడ అంతే!'

'కాదు నా నిర్ణయం మారింది' సునిత గొంతు దుఃఖ స్వరం గానుంది.

సునిత మాటలు శేఖరంకు ఆశ్చర్యంగా తోచాయ్.

'సునితా! అర్థమేంకాకుంటున్నాయ్ నిమాటలు'

'అందరకు అర్థమయ్యేలా చెప్తున్నాను' నాలో అహమే నన్ను ఈ పరిస్థితికి దిగజార్చింది అతని తప్పేమీలేదు. అందమున్న ప్రతి ఆడదికి అదో శాపం. నా మనస్సును అర్థంచేసుకొని నన్నో మనిషిగా తీర్చిదిద్దిన అతనికి జీవితాంతం ఋణ పడివున్నాను' సునిత కళ్ళ నుంచి నిళ్ళు చిమ్మాయ్.

'సుని! అదేం మాటలు ఎవరూ ఎవరికి ఋణ పడి వుండరు. ఒకరి మనసులను ఒకరు అర్థంచేసుకొనే నాడే జీవితాలు ఏ ఒడుదుడుకులు లేకుండా సాఫీగా పోగలదు' శేఖరం మాటలకు సునిత ముఖమంతా ఎంతో వెలుగు చోటు చేసుకొంది.